క్లుప్తంగా

డ్రగ్స్ సేవిస్తే జీవితం నాశనం



కాళేశ్వరం: డ్రగ్స్ సేవిస్తే జీవితం సర్వనాశనం అవుతుందని కాళేశ్వరం ఎస్సై జే.లక్ష్మణ్‌రావు అన్నారు. ఆయన మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయి లాంటి వ్యసనాలకు అలవాటు పడద్దని పేర్కొన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అజీరాబేగం



మొగుళ్లపల్లి: మండలంలోని ఎల్లారెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి అజీరాబేగం ఉత్తమ కార్యదర్శిగా సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక ఆధ్వర్యంలో ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల్లో ముందుండి ప్రజలకు సేవ చేస్తుందన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శిని మెమెంటో, శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెంతల రాజేందర్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర్లపల్లిలో కార్డన్ సెర్చ్



రేగొండ(కొత్తపల్లిగోరి): కొత్తపల్లిగోరి మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో 70 మంది పోలీస్ సిబ్బందితో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని బానోతు మొగిలి, బోడ రాజ్యలక్ష్మీ, బోడ రవి వద్ద సుమారు 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గుడుంబా, గంజాయి నిర్మూలన, సైబర్‌నేరాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సీఐ వేణుచందర్, ఎస్సైలు శ్రీకాంత్‌రెడ్డి, సాంబమూర్తి, శ్రీధర్, రమేష్ , పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మహదేవపూర్: మండలంలోని సూరారం, పెద్దంపేట, సబ్‌స్టేషన్ల పరిధిలో 33 కేవీలైన్ మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించి గమనించాలని ఏఈ శ్రీకాంత్ ఓ ప్రకటనలో కోరారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

కన్నాయిగూడెం: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని సర్పంచ్ కావిరి పద్మ, మండల నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి బియ్యంతో పాటు వంట సరుకులను బుధవారం అందించారు. ఈ సందర్భంగా లస్మయ్య చిత్రపటానికి ఆమె పూలవేసి నివాళులర్పించారు. వారి వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కావిరి చిన్నికృష్ణ, పోలయ్య, బక్కయ్య, వెంకటయ్య, నర్సింహారావు, భిక్షపతి తదితరులు ఉన్నారు.

బర్లగూడెంలో వైద్యశిబిరం



వెంకటాపురం(కె): మండల పరిధిలోని బర్లగూడెంలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఆనంతరం మండల పరిధిలోని ఎస్సీ మర్రిగూడెంగ్రామంలో చిన్నారులకు జరుగుతున్న వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. ఆశ కార్యకర్తలకు ఏఎన్ఎంలకు పలు సూచనలు, సలహాలను అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



భూపాలపల్లి రూరల్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు



గణపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల పరిధిలోని మోరంచపల్లిలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారుల నుంచి గ్యారంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చేందుకు ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో డీపీఓ ఆశాలత, ఎంపీడీఓ అనిల్‌కుమార్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చాడ రఘునాథరెడ్డి, కాంగ్రెస్ నాయకులు చుక్క రమేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అణగారిన ప్రజల సంక్షేమమే లక్ష్యం

గణపురం : అణగారిన ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండలంలోని చెల్పూరులో బుధవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి 6 గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా రెండు పథకాలను అమలు చేయగా మిగతా వాటిని అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమం ద్వారా అధికారులు ప్రాథమిక సమాచారాన్ని సేకరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని 25 గ్రామ పంచాయతీల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి సునిత మాట్లాడుతూ 2180 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణవేణి, తహసీల్దార్ సునీత, ఎంపీఓ వీరస్వామి, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరి దరఖాస్తు స్వీకరించాలి

కాటారం: అభయ హస్తం ఐదు గ్యారంటీల అమలులో భాగంగా గ్రామపంచాయతీల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభ ద్వారా అర్హులైన ప్రతి ఒక్క కుటుంబం నుంచి దరఖాస్తు స్వీకరించాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ అధికారులు, సిబ్బందికి సూచించారు. మండలంలోని చిద్నెపల్లి, ఒడిపిలవంచ, జాదారావుపేట, దామెరకుంట గ్రామాల్లో కొనసాగుతున్న ప్రజాపాలన సభలను బుధవారం ఎంపీడీఓ పర్యవేక్షించారు. ఆయన వెంట ఎంపీఓ ఉపేంద్రయ్య, సర్పంచ్‌లు, టీంలీడర్స్, జీపీ ప్రత్యేకాధికారులు, పంచాయితీ కార్యదర్శులు ఉన్నారు.

మల్హర్‌లో..

మల్హర్: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో బుధవారం అభ్యర్థుల నుంచి 1233 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. మల్లంపల్లిలో 5, కొండంపేటలో 47, దుబ్బపేటలో 2, చిన్నతూండ్లలో 4, ఇప్పలపల్లిలో 11, అడ్వాలపల్లిలో 13, తాడిచర్ల 396, ఎడ్లపల్లి 52, కొయ్యూరులో 29, వల్లెకుంటలో 32,పెదతూండ్లలో 108, మల్లారంలో 261, రుద్రారంలో 273 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు.

ప్రజాపాలనలో అన్ని వర్గాలకు మేలు

రేగొండ(కొత్తపల్లిగోరి): మెరుగైన పాలనే ధ్యేయంగా ప్రజాపాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల్లోని జగ్గయ్యపేట, రంగయ్యపల్లి, రేపాక గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలలో పాల్గొని ప్రజల నుండి అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ప్రజల వద్దకే నేరుగా వెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శామ్యూల్, ఎంపీడీఓ సురేందర్, తహసీల్దార్లు ఎంపీపీ లక్ష్మి, విజయ, తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి : మెట్టుపల్లిలో..



రేగొండ : వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకు ఘన సన్మానం

చిట్యాల: స్థానిక ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు శాలువలతో విలేకరుల బృందం బుధవారం ఘనంగా సన్మానం చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే నివేశన స్థలాలు, ఇండ్ల మంజూరు కోసం కృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన అందరికి నివేశన స్థలాలతో పాటు ఇళ్ల మంజూరు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడుఉ కట్కూరి మొగిలి, ప్రధాన కార్యదర్శి ఆకుల హరీష్, కార్యవర్గ సభ్యులు మహేందర్, రవీందర్, శ్రీనివాస్, ధనుంజయ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



పోతుగల్లులో అవగాన కల్పిస్తున్న అధికారులు

మొగుళ్లపల్లి: వికసిత భారతం సంకల్ప్ యాత్రలో భాగంగా మండలంలోని కొర్కిశాల, పోతుగల్లు గ్రామాల్లో బుధవారం డిజిటల్ వీడియో ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఏపీజీవీబీ మేనేజర్ సూర్య నవీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధికల్పన కోసం కేంద్ర ప్రభుత్వం అనేక రకాలైన రుణాలను అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో అయా గ్రామాల వైద్యసిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి సిబ్బంది పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో సామగ్రి దగ్ధం



కాలిపోయిన ఇంటి సామగ్రి

కాటారం : మండల కేంద్రంలోని గారెపల్లిలో షార్ట్ సర్క్యూట్‌తో ఇంటిలోని సామగ్రి కాలిపోయిన సంఘటన బుధవారం చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళ్తే..నడిగోట దేవేందర్ తన కుటుంబ సభ్యులతో కలిసి గారెపల్లిలోని మహదేవపూర్ రోడ్డు సమీపంలోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. ఉదయం దేవేందర్, ఆయన కుటుంబ సభ్యులు కూలీ పనుల నిమిత్తం వెళ్లారు. ప్రమాదవశాత్తు ఇంట్లో షార్ట్‌సర్క్యూట్ నెలకొని మంటలు చెలరేగాయి. ఇంట్లోని వంట సామగ్రి, దుస్తులు, తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయినట్లు బాధితుడు తెలిపారు. చుట్టుపక్కల వారు గమనించి మంటలు ఆర్పారు. రూ.50వేల మేర నష్టం జరిగినట్లు ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు వేడుకున్నారు.

నర్సరీల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్

కాటారం: హరితహారంలో భాగంగా గ్రామపంచాయతీల్లో చేపడుతున్న నర్సరీల పెంపకంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ శంకర్‌నాయక్ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి సూచించారు. మండలంలోని ప్రతాపగిరిలో ఏర్పాటు చేస్తున్న నర్సరీ పనులను ఆయన బుధవారం పరిశీలించారు. బ్యాగుల ఫిల్లింగ్, వరుసక్రమంలో ఏర్పాటు లాంటి పనులను సక్రమంగా చేపట్టాలని ఆదేశించారు. నర్సరీ ఏర్పాటుపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎంపీడీఓ వెంట ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

ఇంటింటికీ అయోధ్య తలంబ్రాల పంపిణీ



భూపాలపల్లి రూరల్ : ఆలయంలో తలంబ్రాలు పంపిణీ చేస్తున్న భక్తులు



మహాముత్తారం : అక్షింతలు పంపిణీ చేస్తున్న దృశ్యం

భూపాలపల్లి రూరల్: అయోధ్యరామ మందిరం నుంచి వచ్చిన శ్రీరాముని తలంబ్రాల పంపిణీ కార్యక్రమాన్ని భక్తులు బుధవారం మండలంలోని గుర్రంపేట, సుబ్బక్కపల్లి, శ్యాంనగర్ గ్రామాల్లో చేట్టారు. ఈ సందర్భంగా భక్తులు ఇంటింటికి బాజాభజంత్రీలతో, వాయిద్యాలతో గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తలంబ్రాలను పంపిణీ చేశారు. సర్పంచ్‌లు మార్క స్వేత, నగవత్ సుమన్, తిరుపతిరావు, భక్తులు పాల్గొన్నారు.

అక్షింతల పంపిణీ

మహాముత్తారం: అయోధ్య నుంచి వచ్చిన రాముడి అక్షింతలను బుధవారం మండలంలోని మీనాజీపేటలోని శ్రీ రంగనాథస్వామి ఆలయ పూజారులు అక్షింతలను గ్రామంలో తిరుగుతూ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉమాదేవేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ

కాటారం: అయోధ్య శ్రీరామ మందిర్ నిర్మాణం సందర్భంగా అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు, రామమందిరం ఫొటో, తీర్థక్షేత్ర కరపత్రాలను బుధవారం మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భక్తులకు ఇంటింటా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 15 వరకు ప్రతి గ్రామంలో పర్యటించి ప్రతి ఇంటికి అక్షింతలు, ఫొటో అందజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రామ భక్తులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధికి పాటుపడిన సావిత్రిబాయి పూలే



మహదేవపూర్: సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

మల్హర్: తన 17వ ఏటనే పాఠశాలను స్థాపించి మహిళల అభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తి సావిత్రిభాయి పూలే అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేశ్, బీసీ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ విజయగిరి సమ్మయ్య అన్నారు. సావిత్రి బాయిపూలే 193వ జయంతి వేడుకలను మండల కేంద్రం తాడిచర్లలో, కొయ్యూరు సెంటర్‌లో, తాడిచర్ల జూనియర్ కళాశాలలో అధ్యాపకులు ఘనంగా బుధవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు నరేందర్, వెంకట్‌రెడ్డి, కరుణాకర్, స్వరూపరాణి, నరేష్, రమేష్, బీసీ సంఘం నాయకులు ఓదెలు, తిరుపతి, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేగొండ: సావిత్రిబాయి పూలే గొప్ప భారతీయ సంఘ సంస్కర్త, ఆమె కులమత బేధాలకతీతంగా నిమ్నవర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని రామన్నగూడెం తండా ప్రధానోపాధ్యాయుడు కామిడి సతీష్‌రెడ్డి అన్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుసుమ వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

మహదేవపూర్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ బాలికల విద్య కోసం, స్త్రీల సమానత్వం కోసం మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు పర్శురాములు, రజిత, శ్రీనావాస్, రాజు ,రమేష్, మున్నయ్య, రాజేందర్, రవీందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో..

కాళేశ్వరం: కాళేశ్వరంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో హెచ్‌ఎం సునీత ఆధ్వర్యంలో సావిత్రబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె చేసిన సంఘ సంస్కరణలను, సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీశైలం, నాగేశ్వర్‌రావు, రాజేందర్, జ్యోతి, స్వాతి, ఈశ్వరి, భారతిలు పాల్గొన్నారు.



మల్హర్ : కొయ్యూరులో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రేగొండ : సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న సతీష్‌రెడ్డి

సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

చిట్యాల: హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహిళ చైతన్యం మూర్తి సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో ఏవైఎస్ ఆధ్వర్యంలో పూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఏవైఎస్ నాయకులు గుర్రపు రాజమౌళి, కిరణ్, రాజేందర్, అయిలయ్య, శ్రీనివాస్, కుమార్, సదానందం, తిరుపతి, శంకర్ పాల్గొన్నారు.

కాకతీయ హైస్కూల్‌లో

మండల కేంద్రంలో కాకతీయ హైస్కూల్‌లో పూలే జయంతి వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ ఎండి రాజ్‌మహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

మహిళా ఉద్యోగులకు సన్మానం

కాటారం: భారతీయ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పెద్దపల్లిలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కాటారం సబ్‌డివిజన్ పరిధిలోని పలుశాఖలకు చెందిన మహిళా ఉద్యోగులను నిర్వాహకులు సన్మానించారు. ధన్వాడ అంగన్‌వాడీ టీచర్ కారెంగుల శ్రీలత, మహాముత్తారం మండలం బోర్లగూడెం ఏఈఓ ఎండి.అస్మ ఆయా శాఖల్లో పని చేస్తున్న సేవలను గుర్తించిన నిర్వాహకులు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేశారు. శ్రీలత, అస్మను శాలువాతో సన్మానించి ప్రశంసాపత్రాలను అందజేశారు.



కాళేశ్వరం: ఆశ్రమపాఠశాలలో..



చిట్యాల : ఏవైఎస్ ఆధ్వర్యంలో..



కటారం : శ్రీలతను సన్మానిస్తున్న నిర్వాహకులు

బాధిత కుటుంబానికి పరామర్శ



వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మధు

మల్హర్: మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ బుడిగ వెంకటేష్ తల్లి వెంకటమ్మ, రమ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్ట మధు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, సర్పంచ్ ధనలక్ష్మీ నారాయణ, నాయకులు కోట రవి, రాజబాబు, సంపత్, సతీష్, వెంకటేష్, రాము తదితరులు ఉన్నారు.

నూతన సంవత్సరంలో అన్ని విజయాలే కలగాలి



ఎఈ, సబ్‌ఇంజనీర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

మొగుళ్లపల్లి: 2024 నూతన సంవత్సరంలో ప్రజలందరికీ, విద్యుత్ ఉద్యోగులకు, రైతులకు అన్ని విజయాలే కలగాలని ట్రాన్స్‌కో ఏఈ ప్రమోద్ ఆకాంక్షించారు. స్థానిక విద్యుత్ కార్యాలయంలో బుధవారం మండలంలో పనిచేసే విద్యుత్ ఉద్యోగులు బుధవారం ఏఈ ప్రమోద్, సబ్ ఇంజినీర్ హరీష్‌లకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పోర్ మెన్ యాదగిరి, లైన్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్, లైన్‌మెన్‌లు జక్కు రాజేందర్ గౌడ్, శ్రీనివాస్, రఘు, జేఎల్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపేట జాతర దుకాణాలకు వేలం

భూపాలపల్లి రూరల్: మండలంలోని గుర్రంపేటలో ఫిబ్రవరిలో జరిగే సమ్మక్క, సారలమ్మ జాతరలో భాగంగా ఏర్పాటు చేసే వివిధ రకాల దుకాణాలకు శుక్రవారం వేలం నిర్వహించడం జరుగుతుందని ఉత్సవ కమిటీ చైర్మన్ కొండపర్తి సారంగపాణి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎవరైనా పాల్గొనే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

మంత్రి సీతక్కను కలిసిన పార్టీ జిల్లా కార్యదర్శి

గోవిందరావుపేట: మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్ బుధవారం పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి సీతక్కను జిల్లా కాంగ్రెస్ జిల్లా అద్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.